For perusal
Secretary
Member/T
Chairman

తేది: 26-03-2016.

శ్రీయుత గౌరవనీయులైన కార్యదర్శి,
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి, డోర్ నెం. 11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, హైదరాబాద్ -500004.

విషయము:- 2016-17 సం. రానికి TSNPDCL ARR & Retail Supply Tarief, క్రాస్ సబ్సిడి సర్ చార్జ్ మరియు అదనపు సర్ చార్జి ప్రతిపాదనల అనుమతి కోసం 08.03.2016 తేదిన ప్రతిపాదనల దరఖాస్తును TSERC కి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనను గౌరవనీయులైన కమీషనర్ వారిచే ఓ.పి. నెం. 07/2016 గా నమోదు చేయబడినది. ఈ అంశములో Indian National-Congress(INC) తమ అభ్యంతరాలను, సలహాలను ఈ లేఖ ద్వారా సమర్పించుచున్నాము.

DD IT

Respected Sir,

1 ప్రభుత్వ యాజమాన్య సంస్థ TSNPDCL తన నిర్వాహణ సామర్థ్యాన్ని పెంచుకొని, దుబార ఖర్చులను తగ్గించుకొని విద్యుత్ పంపిణి వినియోగం మధ్య వ్యత్యాసాలను అదుపు చేసుకొని వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించుచున్నాము. తరచు విద్యుత్ చార్జీల పెంపు భారాన్ని వినియోగదారులపై మోపకూడదని మా అభిప్రాయం. 2016-17 సం. లో విద్యుత్ వినియోగదారులపై చార్జీల బారం మోపాలని ప్రతిపాదించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

2 గృహ వినియోగదారులపై, రక్షిత మంచినీటి పథకాలకు, స్థానిక సంస్థల (గ్రామ పంచాయితీలు, నగర పంచాయితీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కౌన్సిల్లు, మున్సిపల్ కార్పోరేషన్లు) విద్యుత్ వినియోగంపై చార్జీల భారం మోపడం కారణంగా స్థానిక సంస్థలు ఈ చార్జీల బారాన్ని పరోక్షంగా, పరోక్షంగా ప్రజలపై మోపే అవకాశం ఉన్నది.

3 TSNPDCL పరిధిలోని అన్ని జిల్లాలు తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు సంభవించి ప్రజలకు ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పెంపు ప్రతిపాదనలు చిరు వ్యాపారులపై, కుటీర పరిశ్రమలపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉన్నది. చేతి వృత్తిదారులపై ప్రభావం పడి ఉపాధి అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నది.

TSERC, HYDERABAD INWARD
29 MAR 2016
No. 472 Signature

MEMBER (T) PESHI
No : 307
30/3/16

MEMBER (F) PESHI
No : 315
DATE : 30/3/16

CHAIRMAN PESHI
No : 365
DATE : 31/3/16

Contd Page.2

4 100 యూనిట్లలోపు వినియోగదారులకు ఇచ్చే క్రాస్ సబ్సిడీ నుండి ఆదాయపన్ను చెల్లించే వినియోగదారులను మినహాయించడం ద్వారా TSNPDCL కు కొంత ఆదాయం సమకూరే అవకాశం ఉన్నది.

5 వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నిరంతర విద్యుత్ ను సరఫరా చేయాలి. రెండు విడతలుగా చేయాలని ప్రభుత్వ పెద్దలు యోచిస్తున్నట్లుగా పత్రికా కథనాలలో వస్తున్నాయి. ఈ ప్రతిపాదనలను విరమించుకోవాలి.

ఈ క్రింది వివరాలను అందించవలసినదిగా కోరుచున్నాము.

1 2015-16 సం. లో TSNPDCL పరిధిలో ఎంత మంది వినియోగదారులు విద్యుత్ ఘాతానికి(ప్రమాదానికి) గురైనారు.

2 2015-16 సం. లో TSNDCL పరిధిలో ఎంత మంది విద్యుత్ ప్రమాదములో గాయపడి, మృతిచెందిన వినియోగదారులకు నష్ట పరిహారం అందించారు.

3 2014-15, 2015-16 సం. రాలలో TSNDCL కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత మొత్తములో రూ. లలో సబ్సిడి అందించింది. క్యాటగిరి వారిగా వివరాలు ఇవ్వగలరు.

సూచనలు:-

1 విద్యుత్ ప్రమాదాలలో మృతిచెందిన వినియోగదారులు చెల్లించే నష్టపరిహారం అతితక్కువగా ఉన్నది. దీనిని కనీసం 5 లక్షలకు పెంచాలి.

2 వంటగ్యాస్ వినియోగదారులకు, రైలు ప్రయాణీకులకు, విమాన ప్రయాణీకులకు కల్పిస్తున్న సామూహిక భీమ పధకాన్ని విద్యుత్ వినియోగదారులకు అందజేయాలి.

3 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీల రూపములో TSNPDCL కు అందిస్తున్న సహాయం వాస్తవంగా TSNPDCL వినియోగదారులపై ఖర్చు చేస్తున్న దానికన్న పెద్ద మొత్తములో ఉన్నదని మా పరిశీలనలో వెల్లడైనది.

4 ప్రభుత్వం అందించే సబ్సిడీని నేరుగా విద్యుత్ వినియోగదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలి. వంటగ్యాస్ సబ్సిడీని వినియోగదారులకు నేరుగా కేంద్రప్రభుత్వం తమ బ్యాంకు ఖాతాలో వినియోగదారులకు ఎలా అందిస్తుందో విద్యుత్ వినియోగదారులకు కూడా సబ్సిడీని నగదు బదిలీ చేపట్టాలని కోరుతున్నాము.

Contd. Page.3

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్ ఘుడ్ రాష్ట్రంతో చేసుకున్న విద్యుత్ వినియోగ ఒప్పందం చట్ట విరుద్ధం. యూనిట్ విద్యుత్ కొనుగోలు ధర నిర్ణయించకుండా ఒప్పందాలు చేసుకోవడం చట్ట విరుద్ధం. ఈ విషయమై TSERC పున: సమీక్ష చేయవలసిందిగా కోరుచున్నాము.

పై అంశాలకు ధృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత ARR లలో విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవలసిందిగా Indian National Congress(INC) పక్షాన TSNPDCL, ERC ని కోరుచున్నాము.

కృతజ్ఞతలతో...

భవధీయ,

శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,
పూర్వ మంత్రివర్యులు,
ఆంధ్రప్రదేశ్,
కార్యదర్శి, TPCC CO-Ordination Committee,
#9-36, నడివీధి, మంథని, కరీంనగర్ జిల్లా-505184.
#601, Reliance Jaya Towers, Domalguda,
Hyderabad-500029.

శశిభూషణ్ కాచె,
జిల్లా అధికార ప్రతినిధి
Indian National Congress(INC), Karimnagar Dist.
#8-55, నడివీధి, మంథని, కరీంనగర్ జిల్లా-505184.
Email:- shashibushankache72@gmail.com

దీని ప్రతి:-

శ్రీయుత గౌరవనీయులైన చీఫ్ జనరల్ మేనేజర్ (ఐపిసి & ఆర్.ఎ.సి) ఇంటి నెం. 2-5-31/2, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001.

| అభ్యంతరదారు పేరు & పూర్తి చిరునామ | అభ్యంతరాలు /సలహాల సంక్షిప్త వివరాలు | TSNPDCL టారిఫ్ ప్రతిపాదనలపై మీద మీ అభ్యంతరాలు | TSNPDCL కార్పోరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతి పంపిన ఋజువును జతపరచనైనది | అభ్యంతర దారు వ్యక్తిగతంగా విన్నవించ దల్చారా అవును/కాదు. |
|---|---|---|---|---|
| 1. శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పూర్వ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్, కార్యదర్శి, TPCC CO-Ordination Committee, #9-36, నడివీధి, మంథని, కరీంనగర్ జిల్లా-505184. #601, Reliance Jaya Towers, Domalguda, Hyderabad-500029. | మూడు పేజీల లేఖ సమర్పించనైనది. | మూడు పేజీల లేఖ సమర్పించనైనది. | అవును | అవును |
| 2. శశిభూషణ్ కాచె, జిల్లా అధికార ప్రతినిధి Indian National Congress(INC), Karimnagar Dist. #8-55, నడివీధి, మంథని, కరీంనగర్ జిల్లా-505184. Email:- shashibushankache72@gmail.com | మూడు పేజీల లేఖ సమర్పించనైనది. | మూడు పేజీల లేఖ సమర్పించనైనది. | అవును | అవును |

భవదీయ,

శశిభూషణ్ కాచే
జిల్లా అధికార ప్రతినిధి,
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ
# 8-55, నడివీధి, మంథని 505 184, కరీంనగర్ జిల్లా
email: shashibushankache72@gmail.com,
9440087990, 9885785524